

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 292 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 06-05-2025 | పేజీలు : 6

# ఏడాదంతా పర్యాటక శోభ

- టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్ సిద్ధం చేయాలి
- నైట్ సఫారీ, డాల్ఫిన్ షోల ఏర్పాటును పరిశీలించాలి
- పర్యాటక రంగంలో 20% వృద్ధి సాధించడమే లక్ష్యం
- రాష్ట్రంలో 150 అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- టూరిజం అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, మే 5 (జనస్వరం) :** రాష్ట్రానికి పర్యాటక శోభ తీసుకు రావాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనికోసం టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్‌ను రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోమవారం పర్యాటక రంగంపై సచివాలయంలో టూరిజం అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో ఆస్కారం ఉందన్నారు. ఈ రంగంలో తప్పని సరిగా 20 శాతం వృద్ధి సాధించాలని నిర్దేశించారు. సింగపూర్ తరహాలో రాష్ట్రంలోనూ నైట్ సఫారీ గురించి అధ్యయనం చేయాలని, అందమైన సముద్రతీర ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆక్వాకల్చర్‌లో ఏపీ నంబర్‌వన్‌గా ఉన్నా.. దాన్ని ప్రతిబింబించే ప్రాజెక్టులు ఎక్కడా లేవన్నారు. రాష్ట్రంలోనూ డాల్ఫిన్ షోలు ఏర్పాటు చేయాలని సూచించారు. గండికోటకు యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ గుర్తింపు వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రసాద్ పథకం కింద సింహాచలం, అన్నవరంలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రమంతా 150 అరకు కాఫీ స్టాల్స్, ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భవానీ ఐల్యాండ్, హోప్ ఐల్యాండ్ సహా రాష్ట్రంలోని ఐల్యాండ్లన్నింటినీ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం చెప్పారు. కాగా.. కొండపల్లి, కూచిపూడి, కడియం, మంగళగిరి, చీరాల, బాపట్ల అరకు ప్రాంతాల్లో మొత్తం 14 చోట్ల ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు పేర్కొనగా.. వాటిని 50 చోట్ల ఏర్పాటు చేయాలని సీఎం నిర్దేశించారు. మరోవైపు రాష్ట్రంలోని 20 ప్రధాన దేవాలయాల్లో టెంపుల్ టూరిజాన్ని, అలానే విశాఖ, అమరావతిలో హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేయాలని చెప్పారు. అమరావతిని క్రియేటివ్ సిటీ హబ్‌గా చేయాలన్నారు.

**టెంట్ సిటీస్.. :**

రాష్ట్రంలో అరకు, గండికోట సహా 6 ప్రాంతాల్లో 180 టెంట్‌లతో టెంట్ సిటీస్ ఏర్పాటు చేస్తున్నామని, ఇంకా సీ క్రూయిజ్, రివర్ క్రూయిజ్ సర్వీసులు ప్రవేశ పెడుతున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాజమండ్రి, విజయవాడ, బెరంపార్క్, సూర్యలంకలో పర్యాటకుల కోసం త్వరలోనే హౌస్ బోట్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. రూ.76 కోట్లతో రాష్ట్రంలో పర్యాటక రంగానికి చెందిన 15 హోటళ్లు, రిసార్టులను అప్‌గ్రేడ్ చేయగా, మరో 15 హోటళ్లు, రిసార్టులను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పర్యాటక రంగాన్ని ఆకట్టుకునేందుకు 8 మెగా ఈవెంట్స్, 11 నేషనల్ ఫెయిర్స్, 10 ఇంటర్నేషనల్ ఫెయిర్స్ నిర్వహిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. కొత్తగా రోప్‌వేల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 10 ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. రూ. 12,565 కోట్ల పెట్టుబడితో 8,073 రూముల సామర్థ్యం కలిగిన హోటళ్లు, రిసార్టులకు సంబంధించి మొత్తం 69 ప్రాజెక్టులు చేపట్టేందుకు వివిధ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని సీఎం అధికారులకు చెప్పారు.

**హోమ్‌స్టే పాలసీతో స్థానికులకు జీవనోపాధి :**

స్థానికులకు జీవనోపాధి, సంస్కృతి పరిరక్షణ, సుస్థిర పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 500కి పైగా హోమ్ స్టేలు గుర్తించామని అధికారులు సీఎంకు తెలిపారు. వంతమూరు, మగడ, కూరిడి, తజంగి వంటి అరకు గిరిజన ప్రాంతాల్లోనూ హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తిరుపతిలో ఇప్పటికే ఉన్న 600కు పైగా హోమ్‌స్టేలను ప్రముఖ సంస్థలైన ఎయిర్ బీఎన్‌బీ, యాత్రధామ్, హోమ్‌స్టేస్ ఆఫ్ ఇండియా, మేక్ మై ట్రిప్ తదితర భాగస్వాముల సహకారంతో అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. దీని కోసం ప్రత్యేకంగా హోమ్ స్టే పాలసీ రూపొందించాలని సీఎం అధికారులకు సూచించారు.

# గోడ నాణ్యతపై సంతృప్తి

- నేడు లోతైన విశ్లేషణ చేపడతామన్న విదేశీ నిపుణులు
- పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటన
- డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాం పనుల పరిశీలన
- 'వెదర్‌రాక్'పై జలవనరుల శాఖకు మద్దతు
- వారి వెంట కేంద్ర, రాష్ట్ర అధికారులు



**అమరావతి/పోలవరం, మే 5 (జనస్వరం) :** డయాఫ్రం వాల్ నిర్మాణ పనుల్లో వేగం, నాణ్యతపై విదేశీ నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో వాటిపై మంగళవారం లోతైన విశ్లేషణ చేస్తామన్నారు. ఆదివారమే రాజమహేంద్రవరం చేరుకున్న అమెరికా నిపుణులు డేవిడ్ బి.పాల్, జియాన్ ఫ్రాంకో డి సిక్కో.. కెనడాకు చెందిన సీన్ హెంచ్‌బెర్గర్, రిచర్డ్ డొనెల్లీ సోమవారం ఉదయం పోలవరం ప్రాజెక్టు వద్దకు వచ్చారు. తొలుత సమావేశ కార్యాలయంలో జలవనరుల శాఖ ఇంజనీర్లు, అధికారులతో భేటీ అయ్యారు. అనంతరం డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతంలో పనులను, బట్రస్ డ్యాం పనులను పరిశీలించారు. బట్రస్ డ్యాం నిర్మాణంలో వినియోగిస్తున్న రాతి, కాంక్రీట్ నాణ్యత, జరుగుతున్న పనుల విధానాలను, డయాఫ్రంవాల్ నిర్మాణ ప్రాంతంలో పనులను పరిశీలించారు. డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాం నిర్మాణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన అనంతరం.. నేల గట్టిదనానికి చేస్తున్న పనులు, బట్రస్ డ్యాం నిర్మాణంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ఎగువ కాఫర్ డ్యాం పటిష్ఠతకు చేపట్టిన పనులను తిలకించారు. ఇంజనీర్లను వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రాజక్టు సీఈ కె.నరసింహమూర్తి, మేఘా సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంగర సతీశ్‌బాబు, బావర్ కంపెనీ ప్రతినిధి హసన్ ఆ వివరాలన్నీ తెలియజేశారు. నిపుణుల వెంట పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, కేంద్ర జల సంఘం అధికారులు సరబ్‌జిత్ సింగ్ భక్షి, అశ్వినీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్) అధికారులు మనీశ్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి, వాప్కోస్ ప్రతినిధులు, ఈఎన్‌సీ ఎం. వెంకటేశ్వరరావు, బావర్, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు తదితరులు పర్యటించారు. మధ్యాహ్నం రెండు గంటల దాకా క్షేత్ర స్థాయి పర్యటన చేసిన నిపుణులు.. ప్రాథమికంగా డయాఫ్రం వాల్ నిర్మాణంపైనా.. కాంక్రీట్ మిక్చర్‌పైనా సంతృప్తి వ్యక్తం చేసింది. అయితే వెదర్‌రాక్ (పిండి రాయి)ని పరిగణనలోకి తీసుకోకుండా.. భూమి పొరల్లో ఉన్న గట్టి రాయిని రెండు మీటర్లు తవ్వాలని రాష్ట్ర జల వనరుల శాఖ చేసిన సూచనలతో బావర్ ఏకీభవించలేదు. మరింత లోతుగా గట్టి రాయి తగిలేంత వరకూ వెళ్తే.. సమయం వృధాతో పాటు ఖర్చుకూడా పెరుగుతుందని పేర్కొంది. దీనిపై జల వనరుల శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వెదర్‌రాక్‌ను చేత్తో ముట్టుకుంటేనే పిండిలా రాలిపోతుందని.. దానికి గట్టిదనం ఉండదని.. అందువల్ల సహజసిద్ధమైన గట్టి రాయి తగిలాక.. దానిపై రెండు మీటర్ల లోతులో తవ్వితేనే నిర్మాణంలో గట్టిదనం ఉంటుందని తేల్చిచెప్పింది. కాంట్రాక్టు ఒప్పందంలోను, వాల్ డిజైన్‌లోనూ ఇదే తరహాలో పనులు చేయాలని ఉందని గుర్తుచేసింది. ఉభయపక్షాల వాదనలను ఆసాంతం విన్న అమెరికా, కెనడా నిపుణులు.. జల వనరుల శాఖ సూచనలనే సమర్థించారు. మంగళవారం మరింత లోతుగా విశ్లేషిద్దామన్నారు. ప్రస్తుత పనులు తమ సూచనలు, సలహాలు, డిజైన్ల మేరకే జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

## డీఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- విద్యా శాఖపై మంత్రి లోకేశ్ సమీక్ష


**అమరావతి, మే 5 (జనస్వరం) :** మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయా లని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానానికి ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యా శాఖపై సమీక్షలో మంత్రి మాట్లాడారు. పారదర్శకంగా టీచర్ల బదిలీలు చేపట్టాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని తిరిగి ప్రారంభించేందుకు విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. డిగ్రీ కాలేజీల్లో త్రీ మేజర్, సింగిల్ మేజర్ సబ్జెక్టుల విధానం అమలుపై సంబంధిత భాగస్వాముల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 205 ప్రభుత్వ గ్రంథాలయాలను ప్రక్షాళన చేసి నిరుద్యోగ యువత, ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్ల బదిలీలకు మంత్రి అంగీకారం తెలిపారు. ఉన్నతాధికారులు కోన శశిధర్, భరత్ గుప్తా, కృతికా శుక్లా, విజయరామరాజు పాల్గొన్నారు.

## మరో 2 రోజులు భారీ వర్షాలు, ఎండలు..

కోస్తా జిల్లాలకు విపత్తుల శాఖ హెచ్చరిక

**అమరావతి, విశాఖపట్నం, మే 5 (జనస్వరం) :** రాష్ట్రంలో మంగళ, బుధవారాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉంటాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కొన్ని చోట్ల 41-43 డిగ్రీల ఉష్ణోగ్రతలు, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, గంటకు 50-60కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని వివరించింది. మేఘాలు కమ్ముకున్న వెంటనే పొలాలు, తోటల్లో ఉండే వారంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. రుతుపవనాల రాకకు ముందు.. అంటే మే నెలలో పిడుగులు, ఈదురుగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. తీవ్రమైన ఎండతో వాతావరణంలో ఎక్కువ మార్పులు వస్తుండడంతో ఉద్యానవన పంటలకు ఎక్కువ నష్టం సంభవిస్తుందని పేర్కొన్నారు. రుతుపవనాల రాకకు ముందు అకాలవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోసిన పంటను కల్లాల్లో భద్రపరిచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, సోమవారం నంద్యాల జిల్లా పసుపులలో 42.5, కడప జిల్లా జమ్ములమడకలో 42.4, పల్నాడు జిల్లా రావిపాడులో 42.1, కర్నూలు జిల్లా కలుగోట్లలో 41.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 06 మే 2025,
తిథి : శుద్ధ నవమి (ఉ.08:1వ.కు),
నక్షత్రం : మఖ (మ.03:54వ.కు)
బ్రహ్మ ముహూర్తం : తె.04:07ల తె.04:55
రాహుకాలం : మ.03:14ల సా.04:49,
యమగండం : ఉ.08:54ల ఉ.10:29,
వర్జ్యకాలం : తె.02:53ల తె.04:51 07తా తె.00:38 తె.02:35

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 06 మే 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:39
సూర్యోదయం : ఉదయం గం. 05:54
జొహార్ : మధ్యాహ్నం గం. 12:17
అసర్ : సాయంత్రం గం. 03:28
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:38
ఇష : రాత్రి గం. 07:54




జన స్వరం
విలేకరులు కావలెను
"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# శభాష్ జగన్.. ఇలాగే కొనసాగిస్తే చాలు!

ఎడిటోరియల్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని తిరస్కరించిన జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు కూడా తిరస్కరించారు. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకోకుండా, వారి మనోభావాలను పట్టించుకోకుండా పాలించిన ఫలితమే ఆయన ఎదుర్కొన్న పరాభవం. అయినప్పటికీ, వైసీపీ నేతలు ముఖ్యంగా అంబటి రాంబాబు వంటి వారు ఇంకా అమరావతిపై విషం కక్కుతూనే ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెలరేగి చేసిన తప్పులను ప్రజలు కొంతమేర మరిచినా, అధికారంలో లేకపోయినా అదే ధోరణి కొనసాగించడమే పార్టీకి మరింత నష్టం తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజలకు జగన్ వద్ద సంక్షేమ పథకాలు తప్ప అభివృద్ధిపై ఆశలు లేవు. కానీ చంద్రబాబు నాయుడుపై మాత్రం వారు గట్టి అభిప్రాయాలు పెట్టుకున్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులు పూర్తి చేయగల నాయకుడు, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురాగల నేతగా ఆయనను చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు తన పనితీరుతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారని అర్థం చేసుకునే తెలివి వైసీపీ నేతల్లో కనిపించడం లేదు.

**ప్రముఖ ఘట్టం :**

అమరావతి పునఃప్రారంభం ప్రధాని మోదీ చేతులు మీదుగా ఇటీవలే స్వయంగా అమరావతిలో పునఃప్రారంభ కార్యక్రమానికి హాజరై, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంకల్పానికి మద్దతు ప్రకటించారు. ఈ వేడుకలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన రూ.59,000 కోట్ల విలువైన మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిపారు. ఇందులో అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు, రోడ్లు, హైటెక్ ఇండస్ట్రియల్ కారిడార్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ హబ్‌లు, విద్యుత్, నీటి ప్రాజెక్టులు తదితర రంగాలలో భారీ పెట్టుబడులు ఉన్నాయి. ఈ ఘట్టం ద్వారా ఒక స్పష్టమైన సంకేతం వెళ్లింది. అమరావతే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కేంద్ర బిందువు. రాజధాని అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం కూడా సంపూర్ణంగా అంగీకరించిందన్న సాక్ష్యం ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి వెళ్లింది. ఇది చంద్రబాబు నాయుడి నాయకత్వాన్ని మళ్లీ దేశ దృష్టికి తీసుకొచ్చింది.

**అమరావతి గురించి ప్రజల ఆకాంక్షలు ఏమిటి? :**

అమరావతి కేవలం రాజధాని నగరమే కాదు. అది ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. సమగ్ర ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలన్న సంకల్పానికి ప్రాణం.



అమరావతిని చీల్చి మూడు రాజధానుల డ్రామాతో రాష్ట్రాన్ని మరో పది ఏళ్ళు వెనక్కి నెట్టిన ఘనత వైసీపీకి చెందుతుంది. అమరావతి కోసం పోరాడిన రైతుల ఆశలను పటాపంచలు చేసిన వైసీపీ పాలనపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి వచ్చి, రైతుల పక్షాన నిలిచి, 'అమరావతి ఒకే రాజధాని' అనే నినాదంతో ముందుకుసాగడం ప్రజలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో కూడా వైసీపీ నేతలు అమరావతిని నిరసిస్తూ, అక్కడి అభివృద్ధిని కాదనడం, ప్రాజెక్టులను తక్కువచేసే ప్రయత్నం చేయడం.. వారే తమ పరాజయానికి బీజం వేస్తున్నట్లు ఉంది.

**అమరావతి అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు :**

ప్రస్తుతం అమరావతిలో అసెంబ్లీ, సచివాలయం భవనాల నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. గవర్నర్ నివాసం, హైకోర్టు భవనం, మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి అవుతున్నాయి. రైతులకు అప్పట్లో ఇచ్చిన మాటల ప్రకారం పునరావాసం, పరిహారం కార్యక్రమాలు గణనీయంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో అమరావతిని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ కొనసాగుతోంది. ప్రతిరోజూ కొత్త ప్రాజెక్టులు అనుమోదించబడుతూ, పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి.

**వైసీపీకి చివరకు ఏం మిగులుతుంది? :**

వైసీపీ నాయకులు ఈ సమయంలో కూడా విమర్శల ధోరణి వీడకుండా, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే, ప్రజలు వారిని పూర్తిగా విస్మరిస్తారు. చంద్రబాబు నాయుడు అమరావతిని అభివృద్ధి చేసి చూపించడమే కాదు. రాష్ట్ర అభివృద్ధిని మరో మారు కొత్త ఎత్తుకు తీసుకుపోతారు. అయితే జగన్ చేతిలో వచ్చే ఎన్నికల నాటికి ప్రజలను ఆకట్టుకునే ఒక్క అస్త్రం కూడా మిగలకుండా పోవచ్చు. ఆయన వెంట నడిచే నాయకులు, కార్యకర్తలు కూడా తగ్గిపోవడం తథ్యమే. కనుక "శభాష్ జగన్.. ఇలాగే కొనసాగించు!" అనే విస్మయాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. ఏ నాయకుడు ప్రజల ఆకాంక్షలను విస్మరించినా, ప్రజాస్వామ్యంలో నిత్యకాలం నిలబెట్టుకోలేడు. జగన్‌కు ఈ సత్యం ఎంత త్వరగా అర్థమైతే ఆయనకి అంత మేలు.

**ముగింపు :**

పాలకుని ప్రజల ఆకాంక్షలను నిర్లక్ష్యం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం చివరికి తమకు నష్టం తెస్తుంది. జగన్, అతని నాయకత్వం, వైసీపీ రాజకీయ దృష్టిలో కనీసం ఈ తప్పులపై మళ్లీ ఆలోచించి, ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుంటే, దాని ఫలితంగా తమ రాజకీయ భవిష్యత్తును మెరుగుపరచుకోవచ్చు.

జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.



## అకాల వర్షాలు వలన నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం డిమాండ్**



**ఏలూరు, మే 5 (జనస్వరం) :** అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం ఏలూరు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలు, ఈదురు గాలులు వలన వివిధ పంటలు దెబ్బతిని రైతాంగం నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం తడిచిపోయిందని చెప్పారు. మామిడి,జీడి మామిడి, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పొగాకు తదితర పంటలకు నష్టం జరిగిందన్నారు. పంటలకు జరిగిన నష్టాలను వెంటనే నమోదు చేయాలని కోరారు. పంటలకు ఏ మేరకు నష్టం జరిగితే ఆ మేరకు నష్టాలు నమోదు చేసి నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలని కోరారు.

**చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేయాలి :**

చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలని, భూములు కోల్పోతున్న రైతాంగానికి పూర్తిస్థాయి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పనులు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**కోకో రైతులను ఆదుకోవాలి :**

కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించి కోకో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కోకో రైతులు చేస్తున్న పోరాటానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని చెప్పారు.

**రైతుల పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలి :**

ధాన్యం కొనుగోలు లక్ష్యంతో నిమిత్తం లేకుండా రైతులు, కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు గుండపనేని సురేష్, గుర్రం రాంబాబు, వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ద

## విస్తృతంగా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

**- తాగునీరు, మజ్జిగ సరఫరా కేంద్రాలు ఏర్పాటు**

**- తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ దూసుకుపోతున్న హోప్ ట్రీ, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి నాగ సురేష్**




**దెందులూరు, మే 5 (జనస్వరం) :** తాను జన్మించిన తన సొంత గ్రామంతో పాటు తన వంండ్ల నియోజకవర్గంలో ప్రజలందరూ బాగుండాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకలితో వృద్ధులు ఉండకూడదనే ఉద్దేశంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చక్కగా ముందుకు వెళ్లాలని ఉద్దేశంతో తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తున్న హోప్ ట్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి నాగ సురేష్ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వేసవికాలం వచ్చిందంటే దెందులూరు, సత్యనారాయణపురం జాతీయ రహదారి వద్ద వాహనదారులకు, బాట సారులకు, ప్రజలకు మినరల్ కూలింగ్ వాటర్‌తో పాటు మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేసి తాగునీరు, మజ్జిగ అందిస్తున్నారు. వీరితోపాటు సత్యనారాయణపురం శివారు గ్రామాల్లో ఉన్న వృద్ధులకు సుమారు రోజుకు 30 మంది వరకు భోజనాలను స్వయంగా వృద్ధులకు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దీంతోపాటు విద్యా, వైద్య సేవా కార్యక్రమాలు చేస్తూ హోప్ ట్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి నాగ సురేష్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఎండీ మొండివైఖరిపై నిరసన

**ఎమ్మిగనూరులో ఆర్టీసీ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆందోళన**



**ఎమ్మిగనూరు, మే 5 (జనస్వరం) :** ఆర్టీసీలో కొనసాగుతున్న అన్యాయాలను ఖండిస్తూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకత్వంలో సోమవారం ఎమ్మిగనూరు డిపో వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి రీజనల్ సహాయ కార్యదర్శి ఎన్.పి.ఎం.సాహెబ్ అధ్యక్షత వహించగా, డిపో అధ్యక్షుడు ఎస్.ఎం.రఫీక్, డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, గ్యారేజీ కార్యదర్శి కె.వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఎమ్మిగనూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగించారు. అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ సహాయ కార్యదర్శి ఎన్.పి.ఎం. సాహెబ్ మాట్లాడుతూ, ఉద్యోగుల భద్రతా సర్క్యులర్ 2019ను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు డబుల్ డ్యూటీ భత్యం పెంచాలని, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సంస్థ ద్వారా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, అక్రమ సస్పెన్షన్లు, తొలగింపులను నిలిపివేసి, పారదర్శకమైన బదిలీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ, నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అన్ని కేటగిరీల ప్రమోషన్లు తక్షణమే మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు కల్పించాలన్నారు. నాన్-ఆపరేషన్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంతోపాటు, అనారోగ్య సెలవులకు పూర్తి జీవితం మంజూరు చేయాలని, పాత వైద్య విధానాన్ని తిరిగి అమలు చేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కొనసాగితే, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె కార్యక్రమానికి సన్నద్ధమవుతామని స్పష్టం చేశారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రతి సభ్యుడు ఉత్సాహంగా పాల్గొనాలని ముస్తాక్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో సంయుక్త కార్యదర్శి ఎం.ఎల్. రెడ్డి, ప్రచార కార్యదర్శి బజారప్ప, సహాయ కోశాధికారి కె.తిమ్మప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.డి.గిరి, సభ్యులు జి.నాగరాజు, పి.కె.వలి, యు.నూస్, కె.బి.రాముడు, ఎస్.వి.భాషా, బి.వెంకన్న, నాగలాపురం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## శబ్దాలను శరీర కదలికలుగా మార్చే శక్తి మన మెదడుకి మాత్రమే ఉంటుంది

**- జనసేన నా సేనకు నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్, రాయలసీమ రీజనల్ ? కోఆర్డినేటర్ దారం అనిత**







**మదనపల్లె, మే 5 (జనస్వరం) :** పట్టణంలో విజయ్ కట్ట నూతనంగా ప్రారంభించిన మురళి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌ను జనసేన నా సేనకు నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్, రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ దారం అనిత విజయ్ కట్ట ఆహ్వానం మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నృత్యం, సంగీతం వల్ల కలిగే ప్రయోజనాలను వివ రించారు. "శబ్దాలను శరీర కదలికలుగా మార్చే శక్తి మన మెదడుకి మాత్రమే ఉంటుంది. ఈ ప్రక్రియ కేవలం ఆనందాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, మనసు మనతో మనం కనెక్ట్ అయ్యే ఒక మార్గమూ అవుతుంది," అని ఆమె పేర్కొన్నారు. "నృత్యం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు పొందవచ్చు. డాన్స్ చేసినప్పుడు శరీరమంతా హ్యాపీ హార్మోన్లతో నిండిపోతుంది, అడ్రినలిన్ రష్ పెరుగుతుంది. నాట్యం, ధ్యానం ఇచ్చే ప్రయోజనాలు, ఆత్మస్థైర్యం, ఏకాగ్రత పెంచుతా యన్న విషయాన్ని పరిశోధకు లు ధృవీకరించారు. స్పోర్ట్స్, మార్షల్ ఆర్ట్స్, వాకింగ్ వంటి వాటికంటే ఎక్కువ ప్రయోజనాలను డాన్స్ అందిస్తుందని యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ పరిశోధనలు చెప్తున్నాయి. సాంప్రదాయ నృత్యాలు, ఉదాహ రణకి కథక్, భరతనాట్యం వల్ల శరీరంలోని ఫ్లెక్సిబిలిటీ, క్రియేటి విటీ పెరుగుతాయన్నది అనేక పరి శోధనల ఫలితంగా తెలుస్తోంది. భరతనాట్యం వలన కంటి ఆరోగ్యం, బ్యాలెన్స్, ఏకాగ్రత, గుండె ఆరోగ్యం మెరుగుపడుతాయని కూడా పరిశోధకులు చెప్తు న్నారు. అందుకే గర్బా, కూడియాట్టం వంటి భారతీయ నృత్య రూపాలను ప్రపంచవ్యాప్తంగా 'ఇన్టాజి బుల్ కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ హ్యూమానిటీ'గా గుర్తించారు. డిప్రెషన్, యంగ్జైటి, పార్కిన్సన్స్ వంటి అనేక మానసిక సమస్యలను తొలగించడంలో వైద్యులు డ్యాన్స్ మూవ్మెంట్ తెరపిను వాడుతారు," అని కూడా పేర్కొన్నారు. ముఖ్యంగా, ఆమె నాట్యం, సంగీతం వంటి కళలు ఒత్తిడిని తగ్గించడంలో చాలా ప్రభావవంతమైనవి అని తెలిపారు. "నీటి పరుగుల ప్రపంచంలో అధిక శాతం ఒత్తిడికి గురవుతున్నారు. ఇలాంటి ఒత్తిడిని తగ్గించగలిగే మంచి ప్లాట్ఫార్మ్ ఇలాంటి నృత్య, ఇన్స్టుమెంట్ మ్యూజిక్ అకాడమీలు" ఆమె తెలిపారు.

## దేశానికే తలమానికమైన పోలవరం

**- చిత్తశుద్ధితో పూర్తి చేస్తుంది కూటమి ప్రభుత్వం**

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు, మే 5 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు దిశానిర్దేశంతో, దేశానికి మణిపుష్పమై నిలిచే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ముందుకు తీసుకెళ్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం విజయపథంలో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. స్పిల్‌వే, డయాఫ్రం వాల్ వంటి కీలక నిర్మాణాలను పరిశీలించి, అక్కడ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా, ప్రాజెక్టు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమావేశమై కాంక్రీట్ బేస్ పనుల్లో నాణ్యత పరిరక్షణ అంశాలపై చర్చించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో పుట్టా మహేష్ కుమార్ పునరావాస (అర్ అండ్ అర్) కార్యక్రమాల ప్రగతి గురించి సమగ్ర సమాచారం తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై అధికారులను ప్రశ్నించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ కార్పొరేషన్ చైర్మన్ బోరగం శ్రీను, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ, ఐటీడీఏ పీఓ, ఎమ్మార్వోలు, ప్రాజెక్టు ఇంజినీర్లు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, 7 మండలాల నుండి వచ్చిన కూటమి నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు ఈ పరిశీలనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి జీవనాధారంగా నిలవాలని, జలవనరుల సమృద్ధికి మైలురాయిగా మారాలని ఎంపీ ఆకాంక్షించారు.

## గుండుగోలనులో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మహోత్సవం

**దెందులూరు, మే 5 (జనస్వరం) :** జిల్లాలోని పేరుపొందిన భీమడోలు మండలం గుండుగోలను గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో చాంద్రమాన శ్రీ విశ్వ నామ సంవత్సర విశాఖ శుద్ధ ఏకాదశి ఈ నెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు గుండుగోలనులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతాయని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి కేఎం వంశీ తెలిపారు. ప్రముఖ ఆలయ ప్రధాన అర్చకులు ఎం రామానుజ మంగాపతి చార్యులు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వైభవంగా జరుగుతుందని తెలిపారు. గురువారం అన్న ప్రసాద వితరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ నిర్వహిస్తున్నామని గుండుగోలను శ్రీ వెంకటేశ్వర దేవస్థానం కార్యనిర్వాక అధికారి కేఎం వంశీ తెలిపారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యేలపై భూకబ్జా ఆరోపణలు

### ప్రజావినతుల స్వీకరణలో బాధితుల ఆవేదన



**మంగళగిరి, మే 5 (జనస్వరం) :** గుంటూరులో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలపై భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితులు శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌లకు వినతి పత్రాలు అందజేశారు.

– తాడికొండ మండలానికి చెందిన షేక్ మహాబున్నీస్సా వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామంలోని తమ భూమిని మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దౌర్జన్యంగా చెరువుగా తవ్వించాడని ఆరోపించారు. తమ భూమిపై ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, సమాచారం లేకుండా ఈ చర్యలు చేపట్టారని వాపోయారు. తగిన విచారణ జరిపి న్యాయం చేయాలని ఆమె నేతలకు విజ్ఞప్తి చేశారు.

– విశాఖ జిల్లా గాజువాక మండలం పెదగంట్యాడ గ్రామానికి చెందిన పరుచూరి రామ్మోహనరావు, పరుచూరి జయశ్రీ, పిన్నమనేని గోపాలకృష్ణలు, తిప్పల నాగిరెడ్డి తమ్ముడి కొడుకు నితీష్ కుమార్ తమ కొనుగోలు చేసిన స్థలాలను ఆక్రమించారని ఆరోపించారు. తమ భూములపై సర్వే నిర్వహించి వెంటనే న్యాయం చేయాలని వారు కోరారు.

– వినన్నపేట మండలం కోటిపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు చేశారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

– సత్తెనపల్లికి చెందిన కాటూరి భారతలక్ష్మి, గారపాటి శ్రీనివాస్, అత్తిపట్ల జగన్నాథరావులు మరొకరి స్థలాన్ని తమదిగా చూపి దొంగ రిజిస్ట్రేషన్ చేసి మోసం చేశారని ఆరోపించారు. దోపిడీ చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. 1950 నుంచీ తమ వశంలో ఉన్న భూమిని వైసీపీ హయాంలో పాలెంపల్లి సుబ్బరామిరెడ్డి, ఈశ్వరెడ్డిలు ఆక్రమించుకున్నారని కె.పి.శాంసన్ వాపోయారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు.

– గుంటూరు జిల్లా వెంకగళాయపాలెం గ్రామానికి చెందిన జి. రమేష్ బాబు గతంలో కొన్న భూమి అన్యాక్రాంతమైందని, దాన్ని కబ్జాదారుల నుండి విముక్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

– కర్నూలు జిల్లా డి.బెళగల్ గ్రామానికి చెందిన గడ్డం గోపాల్ 2019లో నిర్మించిన సీసీ రోడ్లకు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులు ఇప్పటికీ మంజూరు కాలేదని తెలిపారు. రూ.10 లక్షలు బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

– విజయవాడ రూరల్ గొల్లపూడికి చెందిన వికలాంగుడు అన్నవరపు వరప్రసాద్ తన పరిస్థితిని వివరిస్తూ మూడు చక్రాల స్కూటీ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు.

– ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడు గ్రామానికి చెందిన రైతు వేగినాటి సుబ్బయ్య విద్యుత్ కనెక్షన్ కోసం తన ఖర్చులతో తీగలను కొనుగోలు చేసినా %ఎవ్% విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం లేదని వాపోయారు.

– బాపట్ల జిల్లా అద్దంకి మున్సిపాలిటీకి చెందిన పుట్టమనిడి తిరుపతమ్మ తన భర్త మందుల షాప్ లో జరిగిన వైద్య విధాన లోపం వల్ల మరణించాడని ఆరోపించారు. సంబంధిత మందుల షాప్ పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజావినతులను స్వీకరించిన నేతలు బాధితుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## చింతచెట్టు చిగురు చూడు...



**పులివెందుల మే 5 (జనస్వరం) :** చింత చిగురును చూస్తే చింతచెట్టు చిగురు. చూడు చిన్నదాన్ని పొగ రుచూడు అన్న పాట. గుర్తొస్తుంది. చింతా కును తేలిగ్గా తీసుకు న్నారంటే పొరబాటే. దీని వల్ల బహుళ ప్రయోజనాలు సిద్ధి స్తాయి. సహజ సిద్ధంగా పోషకాహార పదార్థాలు లభించే చెట్లలో చింతచెట్టు ఒకటి. వేసవిలో కురిసే చినుకులకు అవి చిగుర్లు వేస్తాయి. ఈ చిగుర్లను కొంత మం ది వ్యాపారంగా మార్చుకుని కొంతవరకు ఉపాధి పొందుతారు. గతంలో చింత చిగురుకు కొలబద్ద అంటూ లేదు. ప్రస్తుతం తూకాల ద్వారా వ్యాపారులు చింతాకును విక్ర యిస్తున్నారు. నిత్యావసరం కాకపోయినా సగటు మనిషి ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుంది. వేసవిలో చింతచిగురుతో చేసిన వంట కాటనే ఆరగిస్తారు. అలాగే చింతాకును ఎండబెట్టుకుని తర్వాత వెంపుడుకు వినియోగిస్తారు. ఇక చింతకాయలు కూడా ఉపయోగపడతాయి. చింతకాయలతో పచ్చడి (గుజ్జూరు మిండి) చేసుకుంటారు. ఈ పచ్చడిని నిల్వ చేసుకునే అవకాశం కూడా ఉంది. ఊరుగాయల లాగే జాడీలలో భద్రప రస్తారు. ఇక చింతపండును కూడా కూర లల్లో వినియోగిస్తారు. టమోటాల ధరలు. శాకాన్ని తాకినప్పుడు లేదా అవిశా కొరత ఏర్పడిన నేపథ్యంలో ప్రత్యా, మ్నాయంగా చింతపండును వినియోగిస్తారు. అలాగే చింతచెట్టు నుంచి వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను కూడా తయారు చేస్తారు. వేసవిలో కొంత మంది యువ తులు చిగురును విక్రయిస్తారు. విక్రయించిన సొమ్ముతో ఉపయోగపడే బొట్టుబిళ్లలు, కాటుక, రిబ్బన్లు వంటి అలంకార సామాగ్రిని సమకూర్చు కుంటారు. ఆ మాత్రం ఖర్చు తల్లిదండ్రుల మీద భారం పడకూదదనే యువతుల అభిప్రాయం. జిల్లా సరిహద్దు ప్రాంతం : సత్యసాయి జిల్లా పరిధిలోని కుర్తి, బత్రేల్లి, సిద్ధుగురుపల్లి, కొత్తపల్లి గ్రామాలలో చింత వనాలు ఉన్నాయి. కాలగమనంలో రెండేళ్ల క్రితం తెగుళ్లు సోకడంతో అవి నిట్లనిలువునా ఎండిపోయి ఉపయోగంలే కుండా పోయాయి. దీంతో చింత చిగురు ధరలు ఆకాశన్నంటుతున్నాయి. చిగురు ధర అమాంతం పెరిగి ఆహార చింత వారికి ఏడాది పొడవునా ఆహార ప్రియులను కలవరపెడుతోంది. దాని రేటు మటన్ ధరతో పోటీ పడుతుండడంతో సామాన్యులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు కొనగోలుకు జంకుతున్నారు. చింత చిగురు కూరలు ఈసారి కుదరకపోవచ్చని నిట్టూరుస్తున్నారు. పెద్ద పెద్ద నగరాలల్లో చింత చిగురు మార్కెట్లో రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. రోజు రోజుకీ చింత చిగురు పసిడి ధరలాగా పైకి ఎగబాకుతుందే తప్ప కిందకు. దిగిరావడం ?. భాగ్యనగరంలో శని, ఆదివారాల్లో జరిగే వారాంతపు సంతల్లో కిలో చింతచిగురు రూ.650 పలికింది. కానీ, ఈ ధర రూ.800 చేరుకుంది. అంత ధర పెట్టి కొనుగోలు చాలామంది వినియోగదారులు వెనక్కి వెళుతున్నారు. ఎన్నో ప్రయోజనాలున్న చింతచెట్ల పెంపకం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల పంపిణీ

### పవన్ కళ్యాణ్ ప్రత్యేక సందేశం



**విజయవాడ, మే 5 (జనస్వరం) :** స్థానిక 7వ డివిజన్‌లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న వారికి జనసేన పార్టీ ఐడీ కార్డులు, పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక సందేశాన్ని అందజేసినట్లు జనసేన పార్టీ నాయకులు దోమకొండ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశ చరిత్రలోనే ఏ పార్టీ కూడా ఆలోచించని విధంగా, పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు ఆలోచించి, పార్టీ కోసం పనిచేస్తున్న వారి కుటుంబాలకు ధైర్యాన్ని నింపే విధంగా భరోసా కల్పించే విధంగా, పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి బీమా సౌకర్యం కల్పించిన పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల పాత్ర చాలా కీలకమైనది. వారు పార్టీ బలమైన నిర్మాణానికి కంచుకోటలా నిలబడతారు. ఎల్లవేళలా క్రియాశీలక సభ్యులు ప్రజలకు అండగా నిలబడుతున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, ఆయన ఆశయ సాధన కోసం అలుపెరగక, 7వ డివిజన్లో బలంగా జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లుకుంటున్నాం. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీగా పాల్గొని, పార్టీ ఉద్దేశ్యాలను ప్రజలకు వివరించారు.

## అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ఎన్ఎంయూఏ



**పులివెందుల, మే 5 (జనస్వరం) :** అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్యకు ఎన్ఎంయూఏ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో నందు వివిధ రూట్లలో తిరుగుచున్న బస్సులకు సరిపడా రన్నింగ్ సమయం ఇప్పించుటకు, చట్టప్రకారం పనిగంటలు అమలు చేయాలన్నారు. చనిపోయిన సిబ్బంది కుటుంబానికి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కల్పించుటకు, అదే విధంగా ప్రభుత్వపరంగా పెండింగ్‌లో ఉన్న వారి సెటిల్మెంట్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. గత కొంతకాలం నుండి ఈ డిపోలో సర్వీసు తక్కువ పేరిట తొలగించిన బస్సులు తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. సంస్థలో పనిచేయుచున్న సిబ్బంది దీర్ఘకాలికంగా వివిధ కారణాలతో మెడికల్గా అన్ఫిట్ అయి, ప్రత్యామ్నాయ ఉపాధి గాని, లేక వారి ఫ్యామిలీకు గాని ఉపాధి లేకపోవటం వలన పడుచున్న ఇబ్బందులు దృష్టా ఆ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కనీస చదువు గాని, అనారోగ్యంతో ఉన్న డ్రైవర్లను బలవంతంగా టిమ్లకు పంపించటం వలన కలుగుచున్న ఇబ్బందులు వలన వాటిని నిలుపుదల చేయాలని కోరారు. సంస్థ నందు వివిధ కేటగిరీలలో దీర్ఘకాలికంగా పెండింగ్ నందు ఉన్న ఖాళీలు భర్తీతో పాటు ప్రభుత్వం వద్ద పెండింగ్ నందు ఉన్న ప్రమోషన్స్ వెంటనే అమలు చేయాలని వెల్లడించారు. గత నాలుగేళ్లుగా పెండింగ్ నందు ఉన్న సరండర్ లీవుల డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకులంగా స్పందిస్తుందని వారు కోరారు. కార్యక్రమంలో పులివెందుల డిపో చైర్మన్ జె.వి.రమణ, అధ్యక్షులు ప్రభాకర రెడ్డి, డిపో సెక్రటరీ ఆర్. కేశవ రెడ్డి, డిపో నాయకులు డి.పి.రెడ్డి, ఎన్.ఏ.నారాయణ, పి.వి.నారాయణ, పి.వి.ఎస్. రెడ్డిలు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కొండంత భరోసా

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**పులివెందుల మే 5 (జనస్వరం) :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో 43 మందికి రూ.43,72,853లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఎల్వోసి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా నిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుం దన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే సీఎం చంద్రబాబు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు.

## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

### ఎస్పీ అశోక్ కుమార్



**పులివెందుల, మే 5 (జనస్వరం) :** ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.

# గ్రంధాలయాల్లో విజ్ఞానంతో పాటు వినోదం



**పెదపాడు, మే 5 (జనస్వరం) :** గ్రంధాలయాలు విజ్ఞానాన్ని అందించడంతోపాటు వినోదాన్ని పంచుతాయని గ్రంథపాలకులు దుగ్గిపోగు జాన్ బాబు అన్నారు. పెదపాడు శాఖా గ్రంధాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు సింగంశెట్టి సంజీవరావు రచించిన "బుర్రకోక బుద్ధి" పుస్తకంలోని "దుష్టునిలో మంచి మార్పు" అనే కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించారు .అనంతరం రిసోర్స్ పర్సన్ పెద్దింటి పద్మ చే భారతదేశ మాజీ రాష్ట్రపతి "అబ్దుల్ కలాం" జీవిత చరిత్రను విపులంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా తెలియపరచి బాల బాలికలను కలాం గురించి కొన్ని ప్రశ్నలు అడిగారు. తదుపరి ఇండోర్ గేమ్స్‌లో భాగంగా చేస్ అట నేర్పించి బాల బాలికలతో ఆడించారు. ఈ కార్యక్రమానికి 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టారు.

## ఏర్పుమళ్ళలో ధూంధాంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం



**బొంరాస్‌పేట, మే 5 (జనస్వరం) :** మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ధూంధాంగా జైభీం నినాదాలతో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అంబేడ్కర్ ప్రజాసంఘాల వ్యవస్థాపకుడు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ప్రొఫెసర్ బైరెడ్డి సతీష్, అంబేడ్కర్ ప్రజాసంఘాల వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టెల మల్లేశం, యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి పి.గోవింద్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్య నాయక్, నియోజకవర్గ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు. రమేష్ బాబు, కొడంగల్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, కవి, రచయిత మాసని వెంకటయ్య, గ్రామ పెద్దలు కోట్ల యాదగిరి, అంజిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు నర్సింలు, ముని కుమార్, ఈశ్వర్, శేఖర్, యువజన సంఘం మహిళ నాయకురాలు వెంకటమ్మ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడ ఏర్పాటుకు భూసర్వే

### పోలీసుల బందోబస్తు





**దుద్యాల, మే 5 (జనస్వరం) :** మండలంలోని హకీంపేట్,లగచర్ల సోమవారం భూసర్వే చేపట్టారు. గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భూ సర్వే సమయంలో భారీగా పోలీసులు మోహరించడంతో అధికారులు సర్వేను ముమ్మరం చేశారు. హకింపేట్, లగచర్ల గ్రామాలకు చెందిన రైతుల పట్టా భూమి మొత్తం 99.27 ఎకరాల్లో భూ సర్వే చేసినట్లు తహశీల్దార్ కిషన్ నాయక్ తెలిపారు.ద

## రాగి వైర్లు ఉపయోగించిన ఫ్యాన్లే ఉత్తమ ఎంపిక

### దీర్ఘకాలిక మన్నిక, తక్కువ విద్యుత్ ఖర్చు

**హైదరాబాద్, మే 5 (జనస్వరం) :** వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో, ఇళ్లలో, పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఫ్యాన్ల అవసరం మళ్లీ పెరిగింది. వాతావరణ మార్పుల వల్ల ఈ మధ్యాహ్నాలు మరింత వేడిగా మారడంతో, ఫ్యాన్లు ఇప్పుడు కేవలం సౌకర్యానికి కాకుండా ప్రాణాధార ఉపకరణాలుగా మారాయి. ప్రస్తుత కాలంలో, కొద్ది సంవత్సరాల్లోనే పనితీరు తగ్గిపోతున్న ఆధునిక ఫ్యాన్లతో పోల్చితే, పాత ఫ్యాన్లు ఇంకా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పాత ఫ్యాన్లలో ఉపయోగించిన మెరుగైన పదార్థాలు, ముఖ్యంగా రాగి వాయిర్లు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో దశాబ్దాల క్రితం అమర్చిన ఫ్యాన్లు ఇంకా నాణ్యంగా పని చేస్తున్నాయి. మరోవైపు, తాజాగా ఇళ్లలో, కార్యాలయాల్లో అమర్చిన ఫ్యాన్లు త్వరగా మందగించడం, శబ్దం చేయడం, తరచూ మరమ్మతులు అవసరపడడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాయి. దీనిలో కీలకమైన అంశం ఫ్యాన్ మోటార్‌లో ఉపయోగించే వైండింగ్ పదార్థం. రాగి వాయిర్లు అల్యూమినియంతో పోలిస్తే సుమారు 39 శాతం అధిక ఎలక్ట్రికల్ కండక్టివిటీ కలిగి ఉంటాయి. ఇది విద్యుత్ బదిలీని మరింత సమర్థవంతంగా చేసి, ఫ్యాన్ల పనితీరును మెరుగుపరుస్తుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, డిజియం-ఉజాల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశిష్ మాల్వియా ప్రకారం, "రాగి అత్యుత్తమ విద్యుత్, థర్మల్ కండక్టివిటీ వల్ల ఫ్యాన్లు ఎక్కువ సమర్థవంతంగా, నమ్మకంగా పనిచేస్తాయి. దీర్ఘకాలిక మన్నిక లభించడం వల్ల జీవితకాల వ్యయం తక్కువగా ఉండి వినియోగదారులకు అధిక విలువను అందిస్తుంది" అని తెలిపారు. రాగి వాయిర్లు ఉన్న ఫ్యాన్లు సాధారణంగా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) 3-స్టార్ లేదా అంతకంటే ఎక్కువ రేటింగ్ పొందిన మోడల్స్‌గా లభిస్తాయి. ఇవి అల్యూమినియం వాయిర్లు ఉపయోగించిన ఫ్యాన్లతో పోల్చితే 35 శాతం నుండి 60 శాతం వరకు విద్యుత్ సమర్థవంతంగా పనిచేస్తాయి. ఫలితంగా, ఏడాదికి సుమారు రూ.400 నుండి రూ.500 వరకు విద్యుత్ బిల్లుల్లో పొదుపు సాధ్యమవుతుంది. ఇంకా, రాగి వాయిర్లు ఉన్న ఫ్యాన్లలో విఫలమయ్యే శాతం కన్నా తక్కువగా ఉండగా, అల్యూమినియం వాయిర్లు వాడిన ఫ్యాన్లలో అది 2 శాతం నుండి 7 శాతం వరకు ఉండే అవకాశముంది. దీంతో, మరమ్మతులకు తక్కువ ఖర్చు వస్తుంది. రూ.300 నుండి రూ.600 వరకు ఆదా సాధ్యమవుతుంది. ఈ విధంగా, వేసవి ముప్పును సమర్థంగా ఎదుర్కోవటానికి, దీర్ఘకాలిక మన్నికతో విద్యుత్ పొదుపు సాధించడానికి రాగి వాయిర్లు ఉపయోగించిన ఫ్యాన్లు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తున్నాయని నిపుణులు సూచిస్తున్నారు.

## వైభవంగా రథోత్సవం



**పులివెందుల, మే 5 (జనస్వరం) :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలం బోయన పల్లి గ్రామంలో జరుగుతున్న భద్రావతి భావనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైభవంగా రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మొదటగా భద్రావతి సమేత భావనారాయణ స్వామి వారిని ప్రత్యేక అలంకరణలో కొలువు దీర్చి రథంపై కూర్చోబెట్టి బోయినపల్లి గ్రామ పురవీధుల్లో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు పద్మశాలీలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో బోయినపల్లి గ్రామంలో ప్రత్యేక పండుగ వాతావరణం నెలకొంది.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్య భద్రతకు కేంద్రం పెద్దపీట

**- పీఎంఎంవీవై పథకంతో రూ.11 వేలు ఆర్థిక సాయం**

**- ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి.వెంకటరమణి**



**చింతపల్లి, మే 5 (జనస్వరం) :** గర్భిణీ స్త్రీలకు మాతృత్వ కాలంలో అవసరమైన పోషణ, ఆరోగ్య పరిరక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా ప్రతి అర్హత కలిగిన మహిళకు రూ.11 వేలు ఆర్థిక సాయం అందించబడుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి.వెంకటరమణి తెలిపారు. ఈ పథకం ద్వారా గర్భం దాల్చిన మహిళలకు మూడు విడతలుగా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయబడతాయని ఆమె స్పష్టం చేశారు. గర్భిణీలు స్త్రీలు ఈ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆర్థిక సాయం పొందాలంటే అర్హత కలిగిన మహిళలు https://pmmvy.wcd.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా లక్షల మంది మహిళలు మాతృత్వ కాలంలో ఆర్థికంగా లబ్ధి పొందుతూ, శిశు ఆరోగ్య పరిరక్షణలో విశేష పురోగతి సాధిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తారు.

# జనసేన కార్యకర్తలకు సభ్యత్వ కిట్లు పంపిణీ

**జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు**





**చింతపల్లి, మే 5 (జనస్వరం) :** స్థానిక జనసేన పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రయాణ సమయంలో ఎటువంటి ప్రమాదవశాత్తూ ఆసుపత్రిలో చేరితే, వారి వైద్య ఖర్చులకు జనసేన అండగా నిలుస్తుంది. ఇందుకోసం ఇన్సూరెన్స్ పాలసీని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు, సైనికులకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో జనసేన పార్టీ మరింతగా విస్తరింపజేసి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కో ఆర్డినేటర్ రాజుబాబు, యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు నిర్విరామంగా విద్యుత్ సరఫరా

**- ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం**

**- కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు, మే 5 (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో రూ.కోటి 80 లక్షల వ్యయంతో ఎలక్ట్రికల్ త్రీ–ఫేస్ కరెంట్, 24 గంటలు నిర్విరామంగా అందించే విద్యుత్ సరఫరా లైనును టీడీపీ నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, ఎలక్ట్రికల్ యస్.ఇ. విజయన్, రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్ లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆర్డీఎస్ఎస్ స్కీమ్‌లో మిగతా 18 గ్రామలలో రూ.24 కోట్ల వ్యయంతో ఎలక్ట్రికల్ త్రీ–ఫేస్ కరెంట్, 24 గంటలు నిర్విరామంగా ప్రతి ఇంటికి అందించే విద్యుత్ సరఫరా లైను పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామలలో ఎలక్ట్రికల్ త్రీ–ఫేస్ కరెంట్, 24 గంటలు నిర్విరామంగా ప్రతి ఇంటికి విద్యుత్ అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఎల్లవేళలా ప్రజలు పక్షాన నిలిచి ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవరపాలెం గ్రామంలో ఇప్పటికే దాదాపు రూ.2 కోట్ల 30 లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందని, రాబోవు రోజుల్లో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందుకు సహకరిస్తున్న సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, దేవరపాలెం ఉపసర్పంచ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా పద్మాకర్ రెడ్డి, తాడిపర్తి ఏడుకొండలు నాపా వెంకటేశ్వర్లు, తాడిపర్తి వెంకటేష్, బట్టా సంజీవయ్య, గుంజి అంకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగాలమ్మ గాబు సంబరాల్లో మురళి రాజు




**ప్రత్తిపాడు, మే 5 (జనస్వరం) :** మండలంలోని రాచపల్లి గ్రామంలో ఒమ్మి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్న గంగాలమ్మ అమ్మవారి గాబు సంబరాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు, నరసాపురం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు పాల్గొని గంగాలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని కమిటీ సభ్యులకు రూ.5000లు విరాళం అందజేసారు. ముందుగా కమిటీ సభ్యులు ఆయనకి ఘన స్వాగతం పలికి కండువా వేసి ఘనంగా సన్మానం చేసారు. వైభవంగా జరుగుతున్న గాబు సంబరాలు మురళీ కృష్ణంరాజు తిలకించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి గంగరాజు, ఒమ్మి చక్రం, ఒమ్మి సత్తిబాబు, ఒమ్మి బాబ్జి, మన్యాల అర్జునుడు, మచ్చర్ల శ్రీను, దారా నూకరాజు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, కోన బాబ్జి, పోకనాటి వెంకటేశ్వరరావు, నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పోలవరం పనులను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

**మాజీ మంత్రి పీతల సుజాత**



**మంగళగిరి, మే 5 (జనస్వరం) :** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకుపోతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు దేశానికి ఒక ఆదర్శమని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇది ఒక కలగానే మిగిలిపోయిందని సుజాత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పబలంతో ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తున్నారని, త్వరలోనే దీనిని పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్నదే ఆయన లక్ష్యమని వివరించారు.

**11 నెలల్లో మూడు సందర్శనలు, నిర్మాణంపై ప్రత్యేక సమీక్షలు :**
కూటమి ప్రభుత్వం వచ్చాక 11 నెలల వ్యవధిలోనే చంద్రబాబు పోలవరాన్ని మూడు సార్లు సందర్శించారని, నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షలు నిర్వహించారని సుజాత వెల్లడించారు. పనులను జడ్ స్పీడ్‌తో కొనసాగిస్తూ, నిర్వాసితుల పట్ల అభయ హస్తం చూపిస్తూ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని వివరించారు. పోలవరం నిర్మాణాన్ని 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆమె స్పష్టం చేశారు.

**వైసీపీ హయాంలో నిర్లక్ష్యం, నిధుల దారి మళ్లింపు :**
గత వైసీపీ పాలనలో పోలవరం పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని సుజాత విమర్శించారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.25 వేల కోట్ల అధిక వ్యయం మోపారని, నిర్మాణ పనులు ఆగిపోయాయని ఆరోపించారు. వైసీపీ నిర్లక్ష్యం వల్ల డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. చంద్రబాబు తిరిగి అధికారంలోకి రాగానే రూ.990 కోట్ల వ్యయంతో నూతన డయాఫ్రం వాల్ పనులు చేపట్టారని తెలిపారు. వైసీపీ హయాంలో రైతులు రూ.45 వేల కోట్ల పంటలను నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

**నిర్వాసితులకు అండగా చంద్రబాబు :**
పోలవరం నిర్వాసిత గ్రామాల ప్రజలకు చంద్రబాబు అండగా నిలిచారని పీతల సుజాత తెలిపారు. 26 కాలనీల నిర్మాణం, వేల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, అకౌంట్లలో నిధుల జమ, మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. జగన్ హయాంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, తాజాగా నిర్వాసితుల కోసం రూ.1000 కోట్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. మార్చి నెలలో చంద్రబాబు నిర్వాసితులతో ప్రత్యక్షంగా సమావేశమై భరోసా కల్పించారని, ఎడమ కాలువ పనులు రూ.1000 కోట్లతో ఎనిమిది దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.

**అంతర్జాతీయ నిపుణుల ప్రశంసలు :**
తాజాగా అంతర్జాతీయ నిపుణులు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి సూచనలు చేసినట్లు ఆమె వెల్లడించారు. చంద్రబాబు చొరవతో పనులు అత్యంత నాణ్యతతో కొనసాగుతున్నాయని, ఇది ఆయన పట్టుదల, చిత్తశుద్ధి, సంకల్పబలానికి నిదర్శనమని పీతల సుజాత అన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**



**పులివెందుల, మే 5 (జనస్వరం) :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరిత గతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని**
కడప పట్టణం పాలెం పల్లెకు చెందిన సి.వెంకట సుబ్బమ్మ వితంతు పింఛను పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు దువ్వూరు మండలం, కానగూడూరు కు చెందిన పి.ఖాసీంబూ తాను కొత్తగా నిర్మించుకున్న ఇంటికి నీటి కనెక్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు. తొండూరు మండల కేంద్రానికి చెందిన వి.శివ నారాయణ రెడ్డి సర్వే నెం.347/ఏలో ఓ.18 సెంట్ల స్థలాన్ని పట్టాదారు పుస్తకంలో ఎక్కించవలసిందిగా అభ్యర్థించారు. కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పిడి కిరణ్, ఎస్ డీసీ శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా "మనకోసం మనం" 7వ వార్షికోత్సవం

**- కిడ్నీ పేషెంట్‌కు ఆర్థిక సాయం**

**- వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**




**పోడూరు, మే 5 (జనస్వరం) :** సేవ చేయడంలో కలిగే సంతృప్తి వెలకట్టలేదని మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల పెద్దిరాజు అన్నారు. సోమవారం పోడూరు మండలం జిన్నూరు గ్రామం, పెదపేటలో సాయంత్రం 4 గంటలకు మనకోసం మనం 7వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ అధ్యక్షులు పడాల పెద్దిరాజు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా మనకోసం మనం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, సంస్థ విజయవంతంగా ముందుకు నడవడం, దాతల సమిష్టి సహకారంతో ప్రజలకు సేవ చేయగలగడం చాలా ఉందన్నారు. ఇన్ని సంవత్సరాలుగా మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థకు ఆర్థికంగా సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పడాల కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి మనిషి సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం సంస్థ తరఫున పేద వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తదుపరి స్థానికంగా కిడ్నీ వ్యాధితో ఆరు నెలలుగా బాధ పడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన యజమాని రొక్కాల మాధవరావును పరామర్శించి రూ.5 వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కలిశెట్టి కనకారావు, దాసరి సూర్యనారాయణ, సిద్ధార్థ సతివాడ పెద్దిరాజు స్థానిక పెద్దలు పాల్గొన్నారు

# రూపాయి ఖర్చు చేయొద్దు

**- ఒక్క క్షణం కూడా వృధా చేయవద్దు**

**- మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, మే 5 (జనస్వరం) :** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తన పుట్టినరోజును పురస్కరించుకొని ఒక్క రూపాయి ఖర్చు చేయవద్దని, ఒక్క క్షణం కూడా వృధా చేయవద్దని తెలిపారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా కూటమి శ్రేణులతో పాటు అధికారులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలకు సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి నుంచి మంత్రి రామానాయుడు పుట్టినరోజు జరుపుకోవడానికి ఇష్టపడరు. ఎందుకంటే పుట్టినరోజుకు ఆర్భాటంగా ఖర్చు పెట్టే ప్రతి రూపాయి వృధా ఖర్చు అని భావిస్తుంటారు. ఆ ఉద్దేశంతోనే 2014లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు తన పుట్టినరోజుతోపాటు జనవరి 1 నూతన సంవత్సరం రోజున అందుబాటులో ఉండడం లేదు. తన వద్దకు బొకేలు, కేకులు, స్వీట్లు, దండలు, పండ్లు వంటివి తీసుకురావద్దని, శుభాకాంక్షలు తెలిపే ప్రకటనలు ఇవ్వవద్దని వీటికి కోసం డబ్బులు, సమయాన్ని వృధా చేయవద్దని పిలుపునిచ్చారు. అప్పటినుంచి ఇదే ఆనవాయితీగా వస్తుంది. ఈసారి మంత్రి హోదాలో ఉన్నప్పటికీ ఆయన నిర్ణయంలో ఎటువంటి మార్పు లేకపోవడం విశేషం

# మల్లన్న ఆలయంలో.. హుండీకి కన్నం వేసిన కేటుగాళ్ళు..

**- హుండీలో కానుకలు చోరీచేసిన నలుగురుపై కేసు నమోదు**

**- ఆలయ ఉద్యోగిపై సస్పెన్షన్ వేటుకు రంగం సిద్ధం చేసిన ఈఓ శ్రీనివాసరావు**





**శ్రీశైలం, మే 5 (జనస్వరం) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల దేవస్థానంలోని మల్లికార్జున స్వామి గర్భగుడిలో ఉన్న హుండీకి ఇద్దరు మైనర్లు చోరీ చేస్తూ పట్టుబడ్డారు. ఈ నెల 1న ఉచిత దర్శన క్యూలైన్ ద్వారా అలయంలోకి ప్రవేశించిన మైనర్లు గర్భగుడిలోని రత్నగర్భ గణపతి ఆలయం వద్ద ఉన్న(క్లాత్) హుండీని బ్లేడ్‌తో కోసి, అందులో కొంత డబ్బు తీస్తుండగా దేవస్థానం అధికారులు అనుమానం రావడంతో దేవస్థానం సీసీ కంట్రోల్లో చూసి ఓ బాలుడిని పట్టుకోగా విషయం బట్టబయలైంది. మైనర్ బాలుర వద్ద నుంచి సుమారు రూ.10,150ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పది రోజుల నుంచి ఇద్దరు మైనర్లు దర్శనం పేరుతో ఉచిత క్యూలైన్ల ద్వారా ఆలయంలో తరచూ తిరిగినట్లు సమాచారం తెలుస్తోంది. అయితే కార్యనిర్వాహణాధికారి ఆదేశాలతో దేవస్థానం ఇన్ ఛార్జ్ భద్రతా అధికారి మల్లికార్జునరెడ్డి ఫిర్యాదు మేరకు శ్రీశైలం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి గోప్యంగా పోలీసులు విచారణ చేసి ఇద్దరు మైనర్లు ఇద్దరు మేజర్లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే హుండీ చోరీ కేసులో నలుగురులో ఒక పురుషుడు ఒక స్త్రీ ఇద్దరు మైనర్ బాలురు కావడంతో బాలురు ఇద్దరిని జువైనల్ హోమ్‌కు రిమాండ్‌కు తరలించినట్లుగా వీరిలో ముద్దాయిలు సంగనమోని రమేష్ (34) కాల్వరాల గ్రామం వనపర్తి జిల్లాకాగా, కె.లక్ష్మి ఉరవకొండ, అనంతపురం జిల్లా, ఇద్దరు బాలురు బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా వారీగా శ్రీశైలం టౌన్ సీఐ ప్రసాదరావు తెలిపారు. అయితే చోరీ విషయమై విధుల్లో అలసత్వం ప్రదర్శించిన ఆలయ సీనియర్ అసిస్టెంట్‌ను బాధ్యుడినిగా చేస్తూ సస్పెండ్ చేసేందుకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి యం.శ్రీనివాసరావు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది

**రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మే 5 (జనస్వరం) :** మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో అకాల వర్షాలకు కల్లల్లో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో మండలంలో అపార నష్టం కలిగిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి పర్యటిస్తున్నామన్నారు. ముఖ్యంగా దళారులు వద్ద తక్కువ రేటుకే ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మీ వద్ద ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 250 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరారని, అవసరం అయితే 350 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని మంత్రి అన్నారు. రెండు రోజులపాటు ఆగితే మీకు కనీస మద్దతు ధాన్యాన్ని కల్పించి కొనుగోలు చేస్తామని సంచులు కూడా అవసరమైన మేర అందిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు దారుణంగా విమర్శలు చేస్తున్నాయని, గత ప్రభుత్వం కన్నా ఈ సంవత్సరం 11 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 11,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేమన్నారు. తడిసిన ధాన్యంపై ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్ష ఏర్పాటు చేసి దీనిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శంఖవరంలో డయేరియా కలకలం

- బాధితుల వివరాలు తెలుసుకుంటున్న ఎంపీపీ పర్వత రాజబాబు
- వాంతులు, విరోచనాలతో బాధపడడం డయేరియాకు సంకేతాలు కాదా..?
- ఒకే ఇంటిలో ఇద్దరు, ముగ్గురు చొప్పున రోగులు
- శంఖవరం ఆసుపత్రిలో కేసులు నమోదుకు భయపడుతున్న సిబ్బంది



**శంఖవరం, మే 5 (జనస్వరం) :** మండల కేంద్రం శంఖవరంలో పలువురు వాంతులు, విరోచనాలతో బాధపడుచున్నప్పటికీ అవి డయేరియాకు సంకేతాలు కాదంట. కాకపోతే ఈ రోగాన్ని ఏమంటారో వైద్యులు చెబితే బాగుంటుంది. శంఖవరంలోని ప్రభుత్వాసుపత్రికి సోమవారం ఒక్క రోజే పలువురు రోగులు వాంతులు, వికారం, విరోచనాలతో బాధపడుతూ పలువురు రోగులు ఆసుపత్రికి వస్తే వారిని ఆసుపత్రిలో చేర్చుకుని, సిలైన్ ఎక్కించి, మందులు ఇచ్చి ఇంటికి పంపుచున్నారు. డయేరియాను నిర్ధారించేందుకు ఆసుపత్రి సిబ్బంది భయపడుచున్నారంటే ఇది దేనికి సంకేతం. అసలు డయేరియా అనేది పారిశుధ్య లోపం వల్లగాని, తాగునీటి లోపం వల్ల గాని, కలుషిత ఆహారం స్వీకరించడం వల్ల గాని, వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్లగాని సంభవించే అవకాశాలున్నాయనేది జగమెరిగిన సత్యమే. అయినప్పటికీ డయేరియా లేదని చెబుతున్నప్పటికీ రోగులు రెండు రోజుల క్రితం నుండి బాధపడుచున్నట్లు పలువురు వెల్లడిస్తున్నారు. రోగులు నివాసం ఉంటున్న గృహాలు, పరిసరాల్లో ఆసుపత్రి సిబ్బంది పర్యవేక్షించగా, పంచాయతీ సిబ్బంది పారిశుధ్య చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీపి పర్వత రాజబాబు శంఖవరం ఆసుపత్రిని సందర్శించి, వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నుండే ఎంపీపి రాజ బాబు ఎంపీడీఓ ప్రసాద్‌తో చరవాణిలో మాట్లాడుతూ తక్షణమే శంఖవరంలో పారిశుధ్య చర్యలు మెరుగుపరచాలని, తాగునీటి టాంకులను శుభ్రం చేయించాలని సూచించారు. అనంతరం శంఖవరంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వాసుపత్రి భవనం మధ్యలో గల ఓపెన్ ప్లేస్‌లో పడిన వర్షపు నీరు నిల్వ ఉండిపోతుందని, ఈ నీటిని తొలగించే పనులు చేపట్టించాలని ఆసుపత్రి సిబ్బంది ఎంపీపీ రాజబాబును కోరగా, మండల పరిషత్ నిధులతో తక్షణమే నీటి తొలగింపు పనులు చేపడతామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, మాజీ జెడ్పీటిసి ఈగల అప్పారావు, మాజీ సర్పంచ్ మేకల సత్యనారాయణ (పండు), బొమ్మిడి లిల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన పథకానికి విరాళం!



**శ్రీశైలం, మే 5 (జనస్వరం) :** శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి సోమవారం సాయంత్రం యన్.రామాంజనేయులు నెల్లూరు రూ. 1,00,116 లవిరాళం మొత్తాన్ని సహాయ కార్యనిర్వాహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. దాతకు విరాళానికి తగు రసీదు శ్రీస్వామివార్ల జ్ఞాపిక, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## నేడు కుటుంబ సాధికార సారధుల కార్యక్రమం

**ప్రారంభించనున్న మంత్రి కొలుసు పార్థసారథి**

**కైకలూరు, మే 5 (జనస్వరం) :** పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం 3 గంటలకు నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన కుటుంబ సాధికార సారథులు కార్యక్రమం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఏలూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొంటారని పేర్కొన్నారు. కో-కన్వీనర్లు, రాష్ట్ర, పార్లమెంట్ స్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శిలు, రాష్ట్ర పార్టీ నియమించిన డైరెక్టర్లు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ కుటుంబ సభ్యులు అందరు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కన్వీనర్ నరసింహారావు కోరారు.

## లోతుగడ్డ జంక్షన్ స్మశాన వాటికకు బోరు నిర్మాణానికి శంకుస్థాపన

**గ్రామస్తుల చిరకాల కలను నెరవేర్చిన సర్పంచ్ గోపాల్**



**చింతపల్లి, మే 5 (జనస్వరం) :** లోతుగడ్డ జంక్షన్ సమీపంలోని స్మశాన వాటికకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న బోరు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామస్తుల దీర్ఘకాల కోరికను పరిగణనలోకి తీసుకున్న పెదబరడ గ్రామ సర్పంచ్ సమిడి గోపాల్ జిల్లా పరిషత్ నిధులను వినియోగిస్తూ ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికల్లో పర్యావరణ పరిరక్షణకు, చెట్ల సాగుకు, శుభ్రత నిర్వహణకు నీటి సౌకర్యం ఎంతో అవసరమన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బోరు పూర్తయిన అనంతరం తాగునీటి అవసరాలకే కాకుండా, చెట్ల సాగు, శుభ్రత చర్యలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ గోపాల్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్ గోపాల్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, శాశ్వత నీటి సమస్యకు ఈ బోరు ఉపశమనం కలిగిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాయని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాగూర్, నమ్మి శ్రీను, పిండి రమణ, గొలుసు సురేష్, నక్క రామకృష్ణ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ మృతి అత్యంత బాధాకరం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయాం
- అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వేణుగోపాల్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**నల్లమాడ, మే 5 (జనస్వరం) :** నల్లమడ మండలం ఎర్రవంకపల్లికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మందల వేణు గోపాల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వేణు గోపాల్ పార్థివ దేహాన్ని సందర్శించి, ఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. మృతుడు గోపాల్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఒక నిబద్ధత కలిగిన టీడీపీ కార్యకర్త గోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తగా వేణుగోపాల్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన లేని లోటు ఆ కుటుంబానికి పార్టీకి తీరని లోటని, ఇది ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేనిదనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. వేణుగోపాల్ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్నం లక్ష్మీనారాయణ, ప్రసాద్ రెడ్డి, రామాంజినేయులు, శ్రీరాములు, ఎర్రవంకపల్లి గ్రామస్తులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం

**టీచర్స్ ఫెడరేషన్**




**నంద్యాల, మే 5 (జనస్వరం) :** ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివయ్యలు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలు అంటూ ప్రవేశపెట్టిన విధానాన్ని కొనసాగించకుండా, ఈ ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలు పేరుతో విద్యా రంగాన్ని మరింత గందరగోళానికి గురిచేస్తోందని ఆరోపించారు. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు హానికరంగా మారుతున్నాయని హెచ్చరించారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్న డిమాండ్‌తో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో 1 నుంచి 5వ తరగతి వరకు మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా కొనసాగించాలన్నారు. 6,7 తరగతులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 6 నుంచి 8 తరగతులు ఉన్నచోట ఆరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు జీఓ 55 ప్రకారం కొనసాగించాలని కోరారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలని, 45 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలో రెండో సెక్షన్ ప్రారంభించి, ఆపై ప్రతి 35 మందికి అదనపు సెక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని వారు స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బదిలీలు, పదోన్నతులకు మానవీయ కౌన్సిలింగ్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. అలాగే 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ బకాయిలు సహా అన్ని ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ నిరసన అనంతరం తహసిల్దార్ ప్రియదర్శినికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్‌కమిటీ సభ్యులు వీరేశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, రమేష్, నాగేంద్ర ప్రసాద్, నౌమన్ భాష, మహమ్మద్ అనీఫ్, గాలయ్య, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పుల్లయ్య, రాజేష్, సంతోష్ కుమార్, వెంకటరాముడు, రాజశేఖర్, నాగేంద్ర ఆచారి, యాకోబ్, మహేశ్వర్ రెడ్డి, మహబూబ్ బాషా, కన్నయ్య, నబి రసూల్, లింగమయ్య, మద్దిలేటి రాజు, శ్రీరాములు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**నంద్యాల జిల్లాలో సీపీఎస్ ఉద్యోగుల నిరసన**




**నంద్యాల, మే 5 (జనస్వరం) :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎస్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, జిల్లా సిపిఎస్ సంఘం సభ్యులు కలెక్టరేట్ ఎదుట సీపీఎస్ చైతన్య యాత్రగా ర్యాలీ నిర్వహించి, వినతిపత్రాన్ని డీఆర్ఓ రామ్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ సీపీఎస్ఈఏ నేతలు మాట్లాడుతూ, పాత పెన్షన్ పునరుద్ధరణ, కరువు భత్యం బకాయిలు చెల్లింపు, సిపిఎస్ ఉద్యోగులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బాజీ పఠాన్ మాట్లాడుతూ, "ఒకటే సర్వీస్ అయితే ఒకటే పెన్షన్ ఉండాలి. సీపీఎస్, జీపీఎస్, యుపిఎస్ పేర్లతో ఉద్యోగులను మోసం చేస్తున్నారు" అని ఆరోపించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరీమి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తూ అన్యాయంగా పెన్షన్ హక్కును దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "మేము ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలు రాసి, నేరుగా ఉద్యోగంలో చేరినవాళ్లం. నామినేట్ అయిన వారు మేము కాదు" అని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మాట్లాడుతూ, మూడు ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, చైతన్య యాత్ర ముగిసేలోపు సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1న విజయవాడలో 'పెన్షన్ విద్రోహ దినం' పేరుతో పెన్షన్ మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గ్రీవెన్స్ కమిటీ చైర్మన్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ జిల్లాల్లో చైతన్య యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని, పాత పెన్షన్ సాధించే వరకు ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. "సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్ లక్ష్యం కోసం నాలుగు లక్షల మంది ఉద్యోగులు కలిసి ముందుకు సాగుతారు" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నరసింహ, నంద్యాల జిల్లా నాయకులు మద్దయ్య, ఈశ్వర్ రెడ్డి, పుల్లయ్య నాయక్, పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు నాగ వెంకటేశ్వర్లు, మహమ్మద్ రఫీ, జమీల్ అహ్మద్, ప్రభాకర్ రెడ్డి, చెన్నయ్య, నాగేంద్రప్ప, విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిదంపతులకు సహస్ర దీపాలంకరణసేవ

**స్వామివార్లకు వైభవంగా వెండి రథోత్సవం**



**శ్రీశైలం, మే 5 (జనస్వరం) :** శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లకు సోమవారాన్ని పురస్కరించుకొని సాయంత్రం సహస్ర దీపాలంకరణసేవను నిర్వహించారు. దేవస్థానం సేవలో భాగంగా ముందుగా ఆలయప్రాంగణంలోని అతిపురాతన మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను వివిధ పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి అర్చక, వేదపండితులు వేదమంత్రోచ్చారణలతో పూజలు జరిపించి, పూజల అనంతరం (వెయ్యి దీపాలను వెలిగించి) సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. అనంతరం ఉభయ దేవాలయాల ప్రాంగణంలో శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు (సోమవారం) కావడంతో స్వామివార్లకు వైభవంగా వెండిరథోత్సవసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వెండి రథోత్సవాన్ని శోభాయమానంగా అలంకరించి స్వామివార్ల ఉత్సవమూర్తులను వేంచేపు చేయించి శాస్త్రోక్తంగా విశేష క్రతువు నిర్వహించి వైభవంగా ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ సేవల్లో ఆలయ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డి, మాజీ మంత్రి అనిల్‌లపై విచారణ జరిపించండి

**జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన ఆర్పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె. మాబు**



**నెల్లూరు, మే 5 (జనస్వరం) :** ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌లపై విచారణ చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కి ఆర్పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆర్పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు మీడియాతో మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి అనిల్ కుమార్‌లను అదుపులోకి తీసుకుని విచారణ జరిపించండని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇరిగేషన్ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఇద్దరు కలిసి సోమశిల, కండలేరు కాలువ విస్తీర్ణ పనులకు ఇతర కాంట్రాక్టర్లను భయపెట్టి టెండర్లు వెయ్యనివ్వకుండా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సింగల్ టెండర్ వేసి ఒకే వ్యక్తికి వచ్చే విధంగా. 1300. కోట్లు అధిక ఎస్టిమేషన్లు వేశారని ఆరోపించారు. ఆ వర్కుల్లో దాదాపు 400 కోట్లు అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. గూడూరు సైదాపురం క్వార్ట్జ్‌లో కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని, కనుక వారిద్దరిపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసి విచారణ జరిపిస్తామన్నారు. దోచుకున్న ప్రజాధనాన్ని రికవరీ చేసేదాకా ఆర్ పి ఐ పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంట్రాక్ట్ లైసెన్సును బ్లాక్లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌ల ఇద్దరిపై చట్టపరంగా చర్యలు తీసుకునేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడే ప్రజాప్రతినిధుల భరతం పడతామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తల మధుసూదన్, దుంపల సుబ్బారావు, పట్టపు రంగారావు, నిమ్మల సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కట్టేవరం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం



**తెనాలి, మే 5 (జనస్వరం) :** తెనాలి తాలూకా కట్టేవరం గ్రామ పంచాయితీలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సచివాలయం 2 పరిధిలోని 14, 15, 16, 17 లైన్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ నుంచి సరఫరా అవుతున్న విద్యుత్ లైన్, సమీపంలోని ఆటోనగర్ విద్యుత్ లైన్‌తో కలిపి వేసిన కారణంగా తరచూ మంటలు రేగి కరెంట్ విరమిస్తుంది. ఈ సమస్య గత ఐదేళ్లుగా కొనసాగుతున్నప్పటికీ తెనాలి విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజులుగా వీధి దీపాలు వెలగకుండా గ్రామస్థులు చీకట్లో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ లైన్‌మన్‌కు సమస్యను ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ, ఆయన పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అప్రమత్తమై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకించి రాత్రి సమయాల్లో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండటంతో తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న జగన్ రెడ్డి


లుక్కా సాయిరాం గౌడ్

**విజయవాడ, మే 5 (జనస్వరం) :** గత పాలనలో రైతులకు తగిన న్యాయం చేయని జగన్ రెడ్డి, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**గతంలో రైతుల బాకీలు, ఇప్పుడున్న గమనతా? :**
గత జగన్ రెడ్డి పాలనలో రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసినా, రూ.1632 కోట్ల బకాయి చెల్లించకుండా వదిలేశారని లుక్కా పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆ మొత్తం చెల్లించిందని, ఇప్పుడు రైతులు ధాన్యం ఇచ్చిన 48 గంటల వ్యవధిలోనే వారి ఖాతాలో డబ్బు జమ అవుతోందని వివరించారు.

**దళారీ వ్యవస్థను ఖండించిన కూటమి ప్రభుత్వం :**
కూటమి ప్రభుత్వం దళారీ వ్యవస్థను తొలగించి రైతులకు నేరుగా గిట్టుబాటు ధర అందజేస్తోందని, రైతులు ఈ మార్పును గమనించి అభినందిస్తున్నారని లుక్కా చెప్పారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి సకాలంలో పరామర్శించి, పంట నష్టం అంచనా వేయడంలో కూటమి ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందన్నారు.

**జగన్‌పై తీవ్ర విమర్శలు :**
"పులివెందుల శాసనసభ్యునిగా, మాజీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, అకాల వర్షాల నష్టాన్ని చూసేందుకు కూడా గ్రామాల్లోకి వెళ్లని వ్యక్తి... బెంగళూరుకు పరారై లుక్కు మాయమయ్యాడు," అంటూ లుక్కా తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలకు అబద్ధాలు చెబుతూ తప్పించుకునే పనిలోనే జగన్ రెడ్డి పార్టీ నేతలు ఉన్నారని ఆరోపించారు.

**వైసీపీ పేటీఎం బ్యాచ్ కుట్రలు బయటపడ్డాయి :**
వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు కుట్రలు పన్నుతున్నారని, అయితే ప్రజలు జగన్ రెడ్డి అబద్ధాలను నమ్మే స్థితిలో ఇక లేరని లుక్కా స్పష్టం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు కూడా పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసన్నగూడెంలో మెగా వైద్య శిబిరం

- గ్రామీణ స్థాయిలో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న ఎస్ఎంసీ ఆసుపత్రిని అభినందిస్తున్న గ్రామీణులు



**పెదవేగి, మే 5 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేటర్ స్థాయి వైద్యశాలలు అందిస్తున్న అతి ఖరీదైన వైద్యానికి దీటుగా ఎస్ఎంసీ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ధాన్య రాజ్ ఎస్ఎంసీ విద్యాసంస్థల అధినేత అవినాష్ రాజు చుక్కా ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంపై గ్రామీణ ప్రాంతంలో ఆమె సేవలను ఆసుపత్రి సిబ్బంది సేవలను ప్రజలు కొనియాడుతున్నారు. ఆసన్నగూడెంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో వివిధ ఆరోగ్య రుగ్మతలతో సతమతమవుతున్న రోగులకు ఉచిత సేవలు అందించి, ఉచితంగా మందులను సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరానికి ఎస్ఎంసీ విద్యా సంస్థల అధినేత లయన్ అవినాష్ రాజు చుక్కా, ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఆసన్నగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామీణులు 400 మందికి పైగా వైద్య సేవలు అందుకున్నారు. ఈ శిబిరానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఎస్ఎంసి ఆసుపత్రి యాజమాన్యం నిస్వార్థంతో వైద్య సేవలను నిర్వహించి ఉచిత మందులను సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుమంత్ డయాబెటిక్ వైద్య సేవలు అందించారు. డాక్టర్ హరికిషన్ ఎముకులకు చెందిన రోగులను పరీక్షించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వారి పాటించవలసిన నియమాలను వివరించారు. స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ గీతిక గర్భకోశానికి చెందిన సమస్యలను వారు తీసుకోవాలని జాగ్రత్తలను సూచించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ వృద్ధులకు, యువతీ యువకులకు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం అంతా డాక్టర్ సంధ్యారాణి జనరల్ మెడిసిన్ ఎస్ఎంసి ఆసుపత్రి ఇన్చార్జి పర్యవేక్షణలో నిర్వహించడం గమనార్హం. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఉచిత మెగా వైద్య విషయం శిబిరం నిర్వహించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడంతో ఎస్ఎంసీ ఆసుపత్రి నిస్వార్థ సేవలకు గ్రామీణ ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని సేవలూ వాట్సాప్‌లోనే

- వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన పెంచాలి
- వర్క్‌ఫ్రమ్ హెూం ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం
- డేటా లేక్ పనులు వేగవంతం చేయాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, మే 5 (జనస్వరం) :** ప్రజలకు అన్నిరకాల ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కార్యకలాపాలపై సోమవారం అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. డేటా లేక్ పనులు కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. డ్రోన్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పురపాలక శాఖ, ప్రజారోగ్య శాఖలు దోమల నివారణకు డ్రోన్‌లు ఎక్కువగా వినియోగించాలన్నారు. అలాగే వర్క్‌ఫ్రమ్ హెూంను అమలు చేయాలని, ఈ విధానాన్ని కొనసాగించేలా నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాబోయే మూడేళ్లలో ఎన్ని ఉద్యోగాలను కల్పిస్తామో, వారికి ఎలాంటి నైపుణ్యాలు అందిస్తామో అనే అంశంపై కసరత్తు చేయాలని చెప్పారు. ఆర్టీజీఎస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ.. డేటా లేక్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని సీఎంకు వెల్లడించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 273 రకాల సేవలు అందిస్తున్నామని.. ఈ ఏడాది జూన్ 12 నాటికి 370 నుంచి 380 సేవలు అందిస్తామని చెప్పారు. ఆర్టీజీఎస్‌లో అవేర్ హబ్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను గమనిస్తూ ప్రజలకు సమాచారం అందిస్తామని భాస్కర్ వివరించారు.

## సైకో సీఎంతో రాష్ట్రం సర్వనాశనం

- పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు పరుగులు పెట్టించిన దుర్మార్గుడు జగన్ : మంత్రి అనగాని
- టీడీపీ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ : బాలకృష్ణ



**హిందూపురం, మే 5 (జనస్వరం) :** 'వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంది. జగన్ సృష్టించిన భయానక వాతావరణంవల్ల పరిశ్రమలు పక్క రాష్ట్రానికి వెళ్లిపోయాయి. యువతకు ఉపాధి లేకుండా పోయింది' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం కొల్లకుంట ఇందిరమ్మ కాలనీలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో కలసి మంత్రి 230 మందికి పొజిషన్ సర్టిఫికెట్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం' అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ 'టీడీపీ అంటే జవాబుదారీతనం. రాయలసీమ గడ్డ నా అడ్డా. టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్' అని వార్నింగ్ ఇచ్చారు.

## అభివృద్ధిలో గ్రామ కమిటీల పాత్ర కీలకం

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి



**దెందులూరు, మే 5 (జనస్వరం) :** పెదవేగి మండలం బాపిరాజు గూడెంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, గ్రామస్తుల సమక్షంలో టీడీపీ నూతన గ్రామ కమిటీలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎంపిక చేశారు. బాపిరాజుగూడెం టీడీపీ నూతన గ్రామ కమిటీలో సభ్యులుగా మార్కండేయులు (అధ్యక్షులు), పి.కొండలు (ఉపాధ్యక్షులు), సుబ్బారావు (ప్రధాన కార్యదర్శి), అంకారావు (కార్యదర్శి), నాగరాజు (కార్యదర్శి), మహేష్ (కార్యదర్శి), వేంకటేశ్వర రావు, ఏడు కొండలు, జోజీ, పూర్ణచంద్రరావును టీడీపీ నాయకులు, గ్రామస్తుల సమక్షంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామ సమస్యల పరిష్కారంపై కూడా గ్రామ కమిటీలు ప్రత్యేక కృషి చేయాలని, గ్రామాల్లోని సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి అదేవిధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలాగా కృషి చేయడంలో గ్రామ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా రాట్నాలకుంట, రాయన్న పాలెం, విజయిరాయి, నడిపల్లి, కొండలరావు పాలెం గ్రామాల్లో సైతం గ్రామ కమిటీల నియామకంపై సోమవారం ఆయా గ్రామాల్లోని టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధాకర్, నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, గారపాటి రామసీత, క్లస్టర్ ఇంచార్జ్ మంచినేని శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జోగి పెద పెంటయ్య, ఎస్సీ సెల్ నాయకులు జమలయ్య సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భేటీ



**నెల్లూరు, మే 5 (జనస్వరం) :** సీఎం చంద్రబాబుతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న 339 అభివృద్ధి పనులను సీఎంకి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. మే 15న పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నెల్లూరు రూరల్ లో ప్రారంభిస్తు న్నామని కోటంరెడ్డి తెలియజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి సీఎం చం ద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను విపులంగా వివరించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షలకు కోచింగ్

ఈనెల తొమ్మిది నుంచి ప్రారంభం



**నంద్యాల మే 5 (జనస్వరం) :** జిల్లా పరిధిలోని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రూప్ వన్ ఏపీపీఎస్సీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థుల కోసం గ్రూప్ వన్ మరియు గ్రూప్ టు, బ్యాంకింగ్ పరీక్షలు ఏపీపీఎస్సీ అన్ని పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉన్న అత్యుత్తమ ఫ్యాకల్టీతో సమగ్ర కోర్స్ కవరేజ్ తో మెటీరియల్ తో సహా విద్యార్థులకు అందజేయబడతాయన్నారు. ఈ కోచింగ్ ప్రక్రియ ఈనెల తొమ్మిదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి, విద్యార్థి వ్యవహారాల డీన్ ఏఎస్ ప్రగతి రెడ్డిలు మాట్లాడుతూ రాయలసీమలోని విద్యార్థులకు ముఖ్యంగా ఈ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, కష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలనే వారికి, ముఖ్యంగా శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులకు ఈ మహోన్నత అవకాశాన్ని సద్దినం చేసుకోవాలని వారు సూచించారు. అభ్యర్థులు గూగుల్ ఫామ్ సీట్ నందు తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బయ్య, కుమారు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంస్థల్లో అవకతవకలపై విచారణ

కొణతాల చైర్మన్‌గా ఏడుగురితో సభాసంఘం ఏర్పాటు

**అమరావతి, మే 5 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంక్(ఆప్కాబ్), జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్)ల్లో2019-24 మధ్య జరిగిన అవినీతి, అవకతవకలపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాల్లో జరిగిన అవినీతిని గత అసెంబ్లీ సమావేశాల్లో పలువురు సభ్యులు ప్రస్తావించారు. దీంతో మార్చి 20నఅసెంబ్లీ తీర్మానం మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక హౌస్ కమిటీతో విచారణ జరిపించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏడుగురు సభ్యులతో సభాసంఘాన్ని నియమిస్తూ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సభాసంఘం చైర్మన్‌గా కొణతాల రామకృష్ణ వ్యవహరించనున్నారు. ఎమ్మెల్యేలు కూన రవికుమార్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట్రావు, బూర్ల రామాంజనేయులు, ఎన్ అమరనాథ్‌రెడ్డి సభ్యులుగా నియమితులయ్యారు. సభాసంఘం మొదటి సిటింగ్ తేదీ నుంచి ఆరు నెలల్లోగా నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

- కార్యరూపం దాలుస్తున్న పలు ప్రాజెక్టులు
- విజయవాడ, విశాఖ మెట్రో రైలుకు చర్యలు
- పీఎం ఈ-బస్ కింద ఏపీకి 750 ఏసీ బస్సులు
- కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ డీజీ వెల్లడి



**అమరావతి, మే 5 (జనస్వరం) :** ఏపీ రాజధాని అమరావతి ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ రాజీవ్ జైన్ అన్నారు. ఇప్పటికే వివిధ కేంద్ర పథకాలు, మిషన్‌ల కింద అనేక ప్రాజెక్టులు కార్యరూపం దాలుస్తున్నాయని వివరించారు. సోమవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వం, ఆయా మంత్రిత్వ శాఖలతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ పథకాల కింద సుమారు 38 కిలోమీటర్ల మేర కొత్త రైలు నెట్‌వర్క్‌తోపాటు విజయవాడ, విశాఖపట్టణాల్లో ప్రతిపాదిత మెట్రో రైలు ప్రాజెక్టుల అమలుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద సుమారు 750 ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించామన్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఇప్పటికే రూ. 5,701 కోట్ల విలువైన పనులు (84 శాతం కంటే ఎక్కువ) పూర్తయ్యాయని వివరించారు. ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి కింద లబ్ధిదారులకు 103 శాతం రుణాలు పంపిణీ చేసి ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. ప్రధాన మంత్రి అవాజ్ యోజన (అర్బన్) పథకం కింద ఏపీలో ఇప్పటికే 3.5 లక్షల ఇళ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అటల్ మిషన్ (అమృత్, అమృత్ 2.0) కింద ఏపీలో రూ. 6,200 కోట్ల కంటే ఎక్కువ ప్రతిపాదనలతో కూడిన 367 ప్రాజెక్టుల డీపీఆర్‌కు కేంద్ర ఆమోదం లభించిందని, ఇప్పటికే రూ. 589 కోట్ల నిధులు విడుదలయ్యాయని వివరించారు.

## విద్యుత్ ఒప్పందాలపై అసత్య ప్రచారం

యాక్సిస్‌తో రాష్ట్రానికి అన్ని విధాలా మేలే : మంత్రి గొట్టిపాటి



**అమరావతి, మే 5 (జనస్వరం) :** యాక్సిస్ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై జగన్ పత్రిక అసత్య ప్రచారాలు చేస్తోందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్ర ప్రజలను జగన్ తప్పుదోవపట్టిస్తున్నారని సోమవారం ఆరోపించారు. వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్ కేవలం రూ.2.49కే కొనుగోలు చేశామని జగన్ ప్రచారం చేస్తున్నాడని, అయితే అప్పుడు యూనిట్ రూ.5 కంటే ఎక్కువకే కొన్నారని పేర్కొన్నారు. యాక్సిసతో ఒప్పందం వంద శాతం సక్రమమని, దీనిపై వైసీపీ అబద్దాలాడుతోందని తెలిపారు. యాక్సిస్ కంపెనీ సోలార్‌తోపాటు బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టునూ నిర్వహిస్తుందని.. దీని ద్వారా ప్రజావసరాల మేరకు మాత్రమే విద్యుత్‌ను కొనుగోలు చేస్తామని తెలిపారు. యాక్సిసతో ఒప్పందం వల్ల రాష్ట్రానికి అన్నివిధాలా మేలేనన్నారు. విద్యుత్ డిమాండ్ గరిష్ఠస్థాయిలో ఉన్న సమయంలో యూనిట్‌కు రూ.10 వరకూ చెల్లించి కొనాల్సి వస్తోందని, యాక్సిస్‌తో యూనిట్ రూ.4.65కే లభించనుందని తెలిపారు.

## పవన్ గెలుపు మొక్కు తీర్చుకున్న 96 ఏళ్ల అవ్వ



**కొత్తపల్లి, మే 5 (జనస్వరం) :** ఆ వృద్ధురాలికి జనసేన పార్టీ అంటే ఎనలేని అభిమానం. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపు.. ఆ తర్వాత ఆయన డిప్యూటీ సీఎం కావడంతో సోమవారం మొక్కు తీర్చుకుంది. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలు జనసేన పార్టీకి, పవన్‌కల్యాణ్‌కు వీరాభిమాని. 2024లో పవన్ పిఠాపురం నుంచి పోటీ చేయడంతో.. గ్రామంలోని వేగులమ్మ తల్లికి పొర్లుదండాలు పెట్టింది. పవన్‌ను గెలిపించాలని, ఆయన గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకొంది. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. ఈ నెలతో రూ.27వేలు కాగా, ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించింది. పవన్‌కల్యాణ్‌తో కలిసి బువ్వ తినాలని ఉందని, ఆ బువ్వ తన పింఛను డబ్బుతోనే తయారు చేస్తానని చెప్పింది.